

## రైతు సేవలో

# ఖమ్మం ఏఎంసీ భేష్

### ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సందర్శనలో వరంగల్ డీఎంఓ ప్రసాదరావు కితాబు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరుగడించిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అన్నదాతల సంక్షేమంకోసం కృషిచెయ్యడంలో రాష్ట్రంలో ముందు వరుసలో ఉందని వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్లో కొనుగోళ్ల పక్రియను పరిశీలించేందుకు వరంగల్ జిల్లా కేంద్రానికి సంబంధించిన మార్కెట్ కమిటీ పాలకవర్గం, వర్తక వ్యాపారులు గురువారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వరంగల్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో తమ పంట ఉత్పత్తులతో మార్కెట్‌లోకి అడుగుపెట్టిన రైతులకు వెన్నుదన్నుగా ఉండి వారి శ్రమను దోపిడీకి గురికాకుండా సరైన ప్రతిఫలం దక్కేలా కృషిచేస్తున్న ఖమ్మం ఏఎంసీ సిబ్బంది పనితీరును అభినందించారు. ఇటీవల ఖమ్మం ఏఎంసీకి రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంకు దక్కడంతో పాటు అవార్డు దక్కడం ఇక్కడ ఉద్యోగులు, పాలకవర్గం నిరంతర కృషికి సంకేతమన్నారు. ఖాళీ సంచులకు రైతులకు ఒకొక్క బస్తారు రూ.25లు చెల్లించడమంటే రైతు శ్రేయస్సు కోసం చేపట్టే కార్యక్రమమేనని అన్నారు. అందుకే ఇక్కడ అమల్లో ఉన్న కొన్ని ప్రత్యేకతలను స్వయంగా తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి సిబ్బంది, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వేద ప్రకాష్, ఎగుమతి, దిగుమతి శాఖల సభ్యులు, రైతు కూలీ సంఘం ప్రతినిధులు చందర్ రావులకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ డౌలే లక్ష్మీ ప్రసన్న సాయికిరణ్, ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం, వైస్ చైర్మన్ కొంటెముక్కుల వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. ఖమ్మం వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, మిర్చి శాఖ అధ్యక్ష కార్యదర్శులు మాటేటి నాగేశ్వరరావు, సతీష్, పత్తి శాఖ అధ్యక్ష కార్యదర్శులు నల్లమల ఆనంద్, యడ్లపల్లి సంతోష్, దిగుమతి శాఖ అధ్యక్ష కార్యదర్శులు దిరిశాల వెంకటేశ్వర్లు, ముత్యం ఉప్పల రావుతో సమావేశం నిర్వహించారు. ఖమ్మం మార్కెట్ నందు జరుగు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ల పక్రియను వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం మార్కెట్ నందు రైతులకు ఖాళీ సంచి ఒక్కింటికి రూ.25లు చెల్లించు విధానాన్ని పరిశీలించారు. తదుపరి ఈ-నామ్, వేమెంట్ ఇంటిగ్రేషన్ ప్రక్రియను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ గ్రేడ్-2 కార్యదర్శి బి.బజార్, అసిస్టెంట్ సెక్రటరీలు, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.

## రూ.కోటి ప్రమాద

# బీమా అందజేత

### స్టార్ హెల్త్ కష్టమర్ కుటుంబానికి ఆర్థిక దీమా



**వనం నాగయ్య (కెరటం న్యూస్)**

"స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న ఓ కుటుంబానికి ఆర్థిక ధీమా లభించింది. ప్రమాదం రూపంలో విధి ఆ కుటుంబానికి పెద్ద దిక్కును దూరం చేసినప్పటికీ "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ ఆ కుటుంబ సభ్యులను ఆర్థికంగా చితికిపోకుండా ఆదుకుంది. కారేపల్లికి చెందిన ఎం. వెంకట అప్పారావు "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ లో కాంప్రెహెన్సివ్ పాలసీదారుడిగా కొనసాగుతున్నాడు. కాగా జనవరి నెల 10వ తేదీన మోటార్ సైకిల్ పై వెళుతూ రోడ్డు ప్రామాదానికి గురైన అతను తీవ్ర గాయాలపాలయ్యాడు. అయితే హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతూ అదే నెల 15వ తేదీన మృతి చెందాడు. కాగా "స్టార్ హెల్త్" లో తాను కొనుగోలు చేసిన రూ. కోటి కాంప్రెహెన్సివ్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీకి ప్రమాద బీమా కూడా ఉండటంతో అతని కుటుంబానికి ప్రమాద బీమా కింద రూ.కోటిని "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ కంపెనీ మంజూరు చేసింది. ఈ మేరకు ఆదివారం స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున వెంకట అప్పారావు సతీమణి అరుణకు రూ.కోటి డీడీని టెరిటరీ మేనేజర్ చందా సాంబశివరావు, సేల్స్ మేనేజర్ తల్లాడ కైలాష్ పతి, సీనియర్ సేల్స్ మేనేజర్ శ్రీరామనేని రామారావు, ఏజెంట్ యర్రా సాయి ప్రవీణ్ అందజేశారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తన కుటుంబానికి స్టార్ హెల్త్ భారీ మొత్తాన్ని అందించి ఆదుకున్నందుకు వెంకట అప్పారావు సతీమణి అరుణ "స్టార్ హెల్త్" సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీఆర్ఎస్ నాయకుడు తోటకూరి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**వనం నాగయ్య (కెరటం న్యూస్)**
"స్టార్ హెల్త్"

**వనం నాగయ్య (కెరటం న్యూస్)**
"స్టార్ హెల్త్"